గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ మోసం

- వంద రోజుల్లో పథకాల అమలేదీ?
- కొనసాగుతున్న వాయిదాల పర్వం
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

మంగళపర్తి ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, పక్కన ఎమ్మెల్సీ యాదవరెడ్డి

వెల్దుర్తి, మే 5: ఆరు గ్యారెంటీలంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలు అమలు చేయకుండా విస్మరించి ప్రజలను మోసం చేసిందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం వెల్దుర్తి, యశ్వంతరావుపేట, మంగళపర్తి, మానేపల్లి, అందుగులపల్లి, మహ్మద్‌నగర్‌తండా, ధర్మారం, దామరంచ, కుకునూర్, మన్నెవారి జలాల్‌పూర్, బస్వాపూర్, పంతులపల్లి, ఆరెగూడెం, చర్లపల్లి, శేరీల, నెల్లూర్, హస్తాల్‌పూర్ గ్రామాల్లో ఎమ్మెల్సీ యాదవరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు, వంద రోజుల్లో హామీల అమలు అంటూ



మానేపల్లిలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను నమ్మించిన కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. కేసీఆర్ రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల అవసరాలను గుర్తించి, అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తూ పథకాలు అమలుచేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో మండలంలో హల్దీవాగులో మండుటెండల్లో

కాంగ్రెస్ నుంచి వచ్చిన నాయకులకు బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

నీళ్లు ప్రవహించాయన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కలెక్టర్‌గా జిల్లాలో పని చేసి మంచి అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. కారు గుర్తుకు ఓటేసి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని కోరారు.

బలవంతంగా పార్టీల మార్పు

బీఆర్ఎస్‌కు చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ మభ్యపెడుతూ, బలవంతంగా మార్చుతున్నదని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. బీఆర్ఎస్ మీటింగ్‌లకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలను రానివ్వకుండా అడ్డుకుంటున్నారన్నారన్నారు. మాసాయిపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకులను ఇటీవల బలవంతంగా కాంగ్రెస్‌లో చేర్చుకోగా, వారు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మళ్లీ బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు.

8న కేసీఆర్ రోడ్ షో

ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సాపూర్‌లో ఈ నెల 8న బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ రోడ్ షో ఉంటుందన్నారు. ఈ రోడ్‌షోకు నియోజకవర్గంలోని మండలాలకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు. ప్రచారంలో వెల్దుర్తి, మాసాయిపేట మండలాల అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జడ్పీటీసీ రమేశ్‌గౌడ్, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, దుర్గారెడ్డి, వడ్ల నర్సింలు, శంకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సోమప్ప, మల్లేశ్‌గౌడ్, శేఖర్, పాండురంగం, విష్ణు, గంగాధర్, శాఖారం శ్రీను, శ్రావణ్, వెంకట్‌రెడ్డి, సిద్ధిరాములు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌రూరల్: శివ్వాయిపల్లిలో మాట్లాడుతున్న జడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఆంజాగౌడ్

రామాయంపేట: కోనాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న మెదక్ ఇన్‌చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి



చేగుంట: పోతాన్‌పల్లిలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సాపూర్: కౌడిపల్లి మండలం వెంకట్రావ్‌పేట్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సారా రామాగౌడ్ ఎన్నికల ప్రచారం

చేగుంట: ఇబ్రహీంపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చిన్నశంకరంపేట: ఇంటింటికి ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు

నర్సాపూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పంబల భిక్షపతి

నిజాంపేట నుంచి మాజీ మంత్రి హరీశ్‌రావు రోడ్‌షోకు బయలుదేరుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ అండ

బాధిత కుటుంబసభ్యులకు ఆర్థిక సాయమందిస్తున్న ఎంపీటీసీ బాల్‌రెడ్డి

నిజాంపేట, మే 5: బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి అన్నారు. చల్మెడలో అనారోగ్యంతో మృతి చెందిన లక్ష్మీ, మంజుల కుటుంబీకులను ఆదివారం పరామర్శించి, ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బాబు, ఆలయ మాజీ చైర్మన్ మహేశ్, మాజీ ఎంపీటీసీ కిష్టాగౌడ్, గ్రామస్తులు మల్లేశం, సిద్ధిరాములు, అశోక్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు

మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులు

మెదక్‌రూరల్, మే 5: మండలంలోని మంబోజిపల్లి శివారులో ఉన్న కొయ్యగుట్ట మల్లికార్జున స్వామి ఆలయంలో పూజారి మల్లన్న ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు.

జ్యోతిర్లింగాల మండప పూజ

లింగాలకు పూజ చేస్తున్న భక్తులు

రామాయంపేట, మే 5: పట్టణంలోని పాండు చెరువు కట్టపై వెలిసిన జ్యోతిర్లింగాల ఆలయంలో నిర్వాహకులు సత్యనారాయణరావు మండప పూజలు చేశారు. ఆదివారం వేద బ్రాహ్మణుడు రవితేజ జ్యోతిర్లింగాలకు అభిషేకాలు, మండప పూజ చేసి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దాతలు శీలం లింగారెడ్డి, శ్రీకాంత్, చద్రమౌళి, ప్రసాద్, చంద్రమౌళి ఉన్నారు.

కాంగ్రెస్‌వి ఉత్తుత్త గ్యారెంటీలు

ప్రచారంలో మంజులాదేవి

చేగుంట, మే 5: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఉత్తుత్తవని మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు సతీమణి మంజులాదేవి అన్నారు. ఆదివారం చేగుంటలో బీజేపీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమెతో బీజేపీ మండల అధ్యక్షుడు భూపాల్, మండల మహిళా అధ్యక్షురాలు లావణ్య, మాజీ జడ్పీటీసీ కర్ణశోభపాండు, మాజీ ఏంఎసీ చైర్మన్ సుజాత ఉన్నారు.

బీజేపీకి గుణపాఠం చెప్పాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్

మెదక్‌రూరల్, మే5: మత విద్వేషాలను రెచ్చ గొడుతున్న బీజేపీకి గుణపాఠం చెప్పాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. ఆదివారం మాచవరంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో బీజేపీ ఇతర పార్టీలకు చెందిన సుమారు100 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మాయ మాటలు చెప్పి మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనలో బీజేపీ ఉన్నదన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాసచౌదరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజుద్దీన్, పార్టీ మండల అధ్యక్షుడు శంకర్, ఎంపీటీసీలు శ్రీహరి, ప్రభకర్, నాయకులు నాగారాజు మేకల ఆంజనేయులు, యాదగౌడ్, పవన్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LAND FOR SALE

★గజ్వేల్ టౌన్ మెయిన్ రోడ్డు, SBI దగ్గర, 161 చ.గ. ఇంటి స్థలం అమ్మబడును. సంప్ర: 8143366630, 9989554915.

NT-5274

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

- మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

అల్లాదుర్గం, మే 5: మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. ఆదివారం బహీరాబాద్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు మద్దతుగా మండలంలోని అప్పాజిపల్లి,ముప్పారం, ముస్లాపూర్,గ్రామాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి రైతులను మోసం చేస్తున్నారని,ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.శాసనసభ ఎన్నికల్లో నెరవేర్చలేని హామీలతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు.బీఆర్ఎస్ శ్రేణులు గ్రామాల్లో ప్రచారం ముమ్మరంగా నిర్వహించి ప్రభుత్వ తీరును ఎండగట్టాలన్నారు.సమావేశంలో మాజీ డిసీసీబీ చైర్మన్ జైపాల్‌రెడ్డి,దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహులు,రామాగౌడ్,మోహన్‌రాథోడ్,తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ధాన్యం కొనుగోళ్లు

చండూర్‌లో ధాన్యాన్ని లోడ్ చేస్తున్న కూలీలు

చిలిపిచెడ్ (కొల్చారం), మే 5: కొల్చారం, చిలిపిచెడ్ మండలాల్లో జోరుగా ధాన్యం కొ నుగోలు చేపడుతున్నారు. జిల్లా సివిల్ సప్లై డీఎం వచ్చిన వెంటనే జోరుగా కొనుగోలు చేయడం, వెంట వెంటనే ధాన్యాన్ని లారీలో తరలించడంతో రైతులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఈ సందర్భంగా సోమక్కపేట పీఏసీఎస్ సీఈవో పోచయ్య మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేస్తున్నామన్నారు. ఈ నెల 25 తేదీ వరకు ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యం పూర్తిగా కొంటామన్నారు.

ఈవీఎంల పనితీరును పరిశీలించాలి

నర్సాపూర్ బీవీఆర్ఐటీ కళాశాలలో ఈవీఎంలను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి రాహుల్‌రాజ్

జిల్లా ఎన్నికల అధికారి రాహుల్‌రాజ్

నర్సాపూర్, మే 5: ఈవీఎంల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం నర్సాపూర్ సమీపంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో ఈవీఎంల పనితీరు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలన్నారు. ఈవీఎంలపై సీరియల్ నెంబర్లు, అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన చిహ్నాల ఏర్పాటు పక్కాగా ఉండాలన్నారు. కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి, ఈవీఎంల పనితీరు పరిశీలించాలన్నారు. స్ట్రాంగ్‌రూమ్ నిర్వహణ వివరాలను ఏఆర్‌వోలను అడిగి తెలుసుకున్నారు. నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు. ఆయన వెంట ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులు, దివ్యాంగులకు హోం ఓటింగ్

- 61 రూట్లలో 63 టీంలతో ఓటింగ్

- మొత్తం ఓటర్లు 1506 మంది

మెదక్, మే 5 (నమస్తే తెలంగాణ): 85 ఏళ్ల వృద్ధులు, దివ్యాంగులు ఇంట్లోనే ఉండి ఓటేసేందుకు హోం ఓటింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మెదక్ ఎంపీ నియోజకవర్గ పరిధిలో మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, గజ్వేల్, దుబ్బాక, పటాన్‌చెరు, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. మొత్తం 18, 28,210 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 85 ఏండ్లకు పైబడిన వారు 15,650 మంది ఉన్నారు. ఇందులో హోం ఓటింగ్‌కు 756 మంది దరఖాస్తు చేసుకోగా, 744 మందిని అర్హులుగా గుర్తించారు. దివ్యాంగులు 787 మంది దరఖాస్తు చేసుకోగా, 762 మందిని అర్హులుగా గుర్తించారు. మెదక్ ఎంపీ నియోజకవర్గం పరిధిలో ఈ నెల 3 నుంచి హోం ఓటింగ్‌ను నిర్వహిస్తున్నామని ఎన్నికల అధికారి రాహుల్‌రాజ్ తెలిపారు. మొత్తం 1506 మందికి 61 రూట్లలో 63 బృందాలు పనిచేస్తున్నాయన్నారు.

భక్తిశ్రద్ధలతో చర్చిలో ప్రార్థనలు

మెదక్ మున్సిపాలిటీ, మే 5: మెదక్ చర్చిలో భక్తులు ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గంట గంటకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు పాల్గొని యేసయ్యకు మొక్కులు చెల్లించుకున్నారు. చర్చి ప్రేసిబేటరి ఇన్‌చార్జి రెవరెండ్ శాంతయ్య భక్తులనుద్దేశించి దైవ సందేశం వినిపించారు. ప్రార్థనల్లో పాస్టర్లు రాజశేఖర్, డేవిడ్, జైపాల్, శ్రీనివాస్ సీఎస్ఐ కమిటీ సభ్యులు గంట సంపత్, నోబుల్‌సన్, సువన్‌డగ్లస్, సంశాన్ సందీప్, జాన్సన్, జయరాజ్ పాల్గొన్నారు.

ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

రోడ్డుపై ప్రమాదకరంగా లారీల నిలిపివేత

రైస్‌మిల్ వద్ద రోడ్డుపై నిలిపిన లారీలు

నర్సాపూర్, మే 5: మండలంలోని బ్రాహ్మణపల్లి సమీపంలోని ఓ రైస్‌మిల్ వద్ద ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా ధాన్యం లోడ్‌తో కూడిన లారీలను నిలపడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మూలమలుపు వద్ద లారీలు నిలపడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వాపోతున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి లారీల్లో ధాన్యం తీసుకొచ్చి తూకం వేయడం ఆలస్యం కావడంతో రోడ్డుపైనే నిలుపుతున్నారు. లారీలకు పార్కింగ్ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కేసీఆర్ కాలనీని అభివృద్ధి చేస్తాం

ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

రామాయంపేట, మే 5: కేసీఆర్ కాలనీ అభివృద్ధికి కాంగ్రెస్ కృషి చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ప్రచారంలో భాగంగా రామాయంపేటలోని కేసీఆర్ కాలనీలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు.

ఇంటింటా బీజేపీ ప్రచారం

చిలిపిచెడ్, మే 5: మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రాఘునందన్‌రావుకు మద్దతుగా మండలంలో పార్టీ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, అజ్జమర్రి మాజీ సర్పంచ్ నగేశ్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నర్సాపూర్, మే 5: మండలంలోని రాంచంద్రాపూర్, చిన్నచింతకుంట, సీతారాంపూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సమక్షంలో ఆదివారం పార్టీలో చేరారు.

కాంగ్రెస్‌లోకి కొంగోడు పీఏసీఎస్ చైర్మన్

చిలిపిచెడ్(కొల్చారం), మే 5: కొల్చారం మండలంలోని కొంగోడు పీఏసీఎస్ చైర్మన్ కృపాకర్‌రెడ్డి ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశంగౌడ్ సమక్షంలో మండలంలోని కొంగోడు, జలాల్పూర్, పోతిరెడ్డిపల్లి, గిరిజన తండాలో ప్రచారం చేశారు.

ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే

రోడ్‌షోలో మాట్లాడుతున్న గాలి అనిల్‌కుమార్

నారాయణఖేడ్, మే 5: దొంగ హామీలిచ్చి.. మాయమాటలు చెప్పి.. అధికారం చేపట్టిన తర్వాత హామీలను అమలు చేయని కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదని దేవుడి మీద ఒట్లు పెడుతూ మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ అన్నారు. ఆదివారం నారాయణఖేడ్‌లో నిర్వహించిన భారీ రోడ్‌షోలో ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. హామీలను ఎగ్గొట్టడంలో కాంగ్రెస్, బీజేపీ రెండు దొందూదొందేనని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో అనేక హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. బోధన్ నుంచి బీదర్ వరకు రైల్వేలైన్ వేస్తామని నమ్మించి ఓట్లు దండుకున్న కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు తేలేదన్నారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తే నారాయణఖేడ్‌కు రైల్వేలైన్ తెస్తానన్నారు. బసవేశ్వర ఎత్తిపోతల పథకాన్ని కాంగ్రెస్ రద్దు చేసిందని, తనను గెలిపిస్తే ఎత్తిపోతల పథకం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఉపాధి కల్పనకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి జాబ్‌మేళాలు నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధే కనిపిస్తుందన్నారు. 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు.

గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఏం చేయలే..

కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఎలాంటి అభివృద్ధి చేయలేదని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. సర్పంచ్ మొదలుకొని ప్రధాన మంత్రి వరకు ఉన్నప్పుడు గ్రామాల పరిస్థితి ఎలా ఉండేదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ప్రజల అవసరాలు గుర్తించి అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. బీజేపీ రాముడి పేరిట ఓట్లు దండుకోవడం తప్ప చేసిందేమీలేదన్నారు.

ఖేడ్‌లో రోడ్‌షోకు జనసందోహం

నారాయణఖేడ్‌లో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ రోడ్‌షో విజయవంతమైంది. బసవేశ్వర చౌక్ నుంచి రాజీవ్‌చౌక్ వరకు పెద్ద ర్యాలీ నిర్వహించగా, మండలంలోని ఆయా గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి మఠం భిక్షపతి రోడ్‌షోలో పాల్గొనగా, కార్యకర్తలు, ప్రజలు డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ ర్యాలీలో ఉత్సాహంగా ముందుకు సాగారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, పట్టణ అధ్యక్షుడు నగేశ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

FORMAT C - 1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of the Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **PARUPATI VENKATRAMA REDDY H.No. 27-10 RP/2 RAJAPUSHPA HOUSE TELLAPUR RAMACHANDRAPURAM MANDAL SANGAREDDY DISTRICT TELANGANA-502032**

Name of Political Party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent Candidates should write "Independent" here)

Name of Election : **GENERAL ELECTIONS TO HOUSE OF PEOPLE (LOK SABHA)-2024**

*Name of Constituency : 06-MEDAK PARLIAMENTARY CONSTITUENCY

I, **PARUPATI VENKATRAMA REDDY (Name of Candidate)**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case (s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
01	Not Applica-ble	Cr No. 112/2024, Dt:08-04-2024 PS-SIDDIPET III-TOWN	Pending Investi-gation	U/s. 188, 171-B r/w 171-E of IPC. It is alleged that without prior permission of Assistant Returning Officer a meeting was conducted with various Govt. employees and arranged meals to entice them on 07-04-2024 at Reddy Function Hall, Siddipet

(B) Details about cases of conviction for criminal offences

Sl. No	Name of Court & Date(s) of order (s)	Description of offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
01	Not Applicable	Not Applicable	Not Applicable